జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
గురువారం | 10 | సెప్టెంబర్ | 2026 | పేజీలు : 11

## ఆర్ఆర్ఆర్ భూసేకరణ వేగవంతం చేయాలి

నేషనల్ హైవే అధికారులకు భూమి అప్పగించేలా చర్యలు చేపట్టాలి

ప్రత్యేక కార్యదర్శి కె. గంగాధర్




2 లో

### పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎంపీ రఘునందన్ రావు

# మన గ్రామం మన బాధ్యత



మిరుదొడ్డి, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి): గ్రామాభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ ఎంపీ రఘునందన్రావు పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంట్రాక్టర్లు సమష్టిగా కృషి చేస్తేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కాసులాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ను ఎంపీ రఘునందన్రావు ప్రారంభించారు. అనంతరం వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రధాన మిగతా 2లో..

## నిమ్స్‌లో తూంకుంట నర్సారెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ ప్రముఖులు

మాజీ రాజ్యసభ సభ్యులు కేశవరావు



10లో..



## వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

జిల్లా కలెక్టర్ కె.హైమావతి

2 లో

## కొమురవెల్లి రైల్వే స్టేషన్‌లో రూ.40 కోట్లతో అదనపు ప్లాట్‌ఫామ్

భక్తుల సౌకర్యార్థం 24 గంటలు రైల్వే సిబ్బంది అందుబాటులో

సికింద్రాబాద్ నుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక రైళ్లు నడపాలని విజ్ఞప్తి





## వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

### జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట, సెప్టెంబర్ 09 ,(ప్రజాజ్యోతి):వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ నాణ్యతపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని భూగర్భ జలాలను పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ముందుగా గ్రామాలు, మండలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాల్లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ భవనాల్లో చేపట్టే ఈ నిర్మాణాలు ప్రజలకు ఆదర్శంగా నిలిచి, వారు తమ ఇళ్లలో కూడా వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ నీటి సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. జలసిరి కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి సిద్దిపేట జిల్లాను నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్డీఓ రమేష్, కొండపాక ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, దుద్దేడ సర్పంచ్ శివకుమార్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి రైల్వే స్టేషన్లో రూ.40 కోట్లతో అదనపు ప్లాట్‌ఫామ్

కొమురవెల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):- ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారి దేవాలయాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ కమర్షియల్ ఆపరేటింగ్ మేనేజర్ డాక్టర్ పద్మజ (ఐఖీ) బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వర్గాలు ఆమెకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కొమురవెల్లి రైల్వే స్టేషన్కు భక్తుల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరే విధంగా ఒక రైలు, సాయంత్రం 5 గంటలకు మరో రైలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా బుధవారం రోజున స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నందున ఆ రోజు ప్రత్యేక రైలు నడపాలని కోరారు.

#### రూ.40 కోట్లతో అదనపు ప్లాట్ఫామ్

డాక్టర్ పద్మజ మాట్లాడుతూ కొమురవెల్లి రైల్వే స్టేషన్లో సుమారు రూ.40 కోట్ల వ్యయంతో అదనపు ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారుఅదేవిధంగా మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే మార్గం పూర్తయితే టెంపుల్ కారిడార్ ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ మార్గం ద్వారా నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయాలకు భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.

#### 24 గంటలు రైల్వే సిబ్బంది అందుబాటులో

కొమురవెల్లి రైల్వే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల పాటు రైల్వే సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామని డాక్టర్ పద్మజ వెల్లడించారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా రైల్వే సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామం మన బాధ్యత

మొదటి పేజీ తరువాయి..

రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ రోడ్ల పరిస్థితిని పరిశీలించిన ఎంపీ రఘునందన్రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే కాసులాబాద్తో పాటు పలు గ్రామాల్లో రహదారుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా సంబంధిత నిధులు విడుదల కాకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా కాంట్రాక్టర్లు కూడా పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ కనీసం గ్రామ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతగా భాగస్వాములు కాకపోవడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంపై మమకారంతో ముందుకు వచ్చి ప్రధాన రహదారుల అభివృద్ధికి సహకరించాలని కాంట్రాక్టర్లు, నాయకులను కోరారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం ద్వారా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. కాసులాబాద్ గ్రామానికి డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, గోదాం, హైమాక్స్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలు అవసరమని ఉపసర్పంచ్ రాజు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పెండింగ్లో





ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు కొత్తగా అవసరమైన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ రఘునందన్ రావు త్వరలోనే గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే కాసులాబాద్ గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందని ఎంపీ విమర్శించారు. ఇకపై గ్రామాభివృద్ధికి అందరూ సమష్టిగా ముందుకు రావాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామస్తులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎంపీ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఓపెన్ జిమ్ ప్రారంభం కావడం, కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన జరగడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబాయ్ కొమురయ్య, వార్డు సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు గౌరీశం, రాజు, నరేష్, భాను, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ భూసేకరణ వేగవంతం చేయాలి

### నేషనల్ హైవే అధికారులకు భూమి అప్పగించేలా చర్యలు చేపట్టాలి

### ప్రత్యేక కార్యదర్శి కె. గంగాధర్

సిద్దిపేట, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి కె. గంగాధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించా రు.బుధవారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతితో కలిసి నేషనల్ హైవే, రెవెన్యూ శాఖ అధికారులతో ఆర్ఆర్ఆర్ భూసేకరణపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్పూర్ మండలాల మీదుగా రీజనల్ రింగ్ రోడ్ వెళ్లనున్న నేపథ్యంలో భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.భూసేకరణకు సంబంధించిన ఆర్బిట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్తో ఈ ప్రాంతానికి కలిగే అభివృద్ధి ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో డ్రోన్ సర్వే నిర్వహించి, రైతులు కొత్తగా పంటలు సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూసేకరణ పూర్తయిన భూమిని నిబంధనల ప్రకారం నేషనల్ హైవే అధికారులకు అప్పగించాలని ఆదేశించారు.ఆర్ఆర్ఆర్ కోసం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించిన భూమిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక కార్యదర్శి సూచించారు.సమీక్షలో ఆర్డీఓ చంద్రకళ, నేషనల్ హైవే అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.



## 24 గంటల విద్యుత్ ఇవ్వాలి.. సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

### విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన బీఆర్ఎస్ నాయకులు



జగదేవ్పూర్ , సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి): రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలి సీఎం రేవంత్రెడ్డి రాజీనామా చేయాలని కొండపోచమ్మ మాజీ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కావ్య దర్గయ్య అన్నారు. బుధవారం మండలంలోని చాట్లపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ను బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారు. మాజీ ఎంపీటీసీ కావ్య దర్గయ్య, మాజీ కొండపోచమ్మ చైర్మన్ జంబూల శ్రీనివాస్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, అనంతరం రోడ్డుపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్రెడ్డి రాజీనామా చేయాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు స్వామి, మాజీ సర్పంచ్ మల్లయ్య, భాస్కర్, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

### అనుచిత వ్యాఖ్యల పై ఫిర్యాదు




సిద్దిపేట, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి): ఇటీవల తీన్మార్ మల్లన్న మీడియా వేదికగా, రెడ్డి సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యల్ని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండించింది. చట్ట ప్రకారం తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డికి తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు పిర్యాదు చేశారు. బాధ్యత యుతమైన పదవిలో కొనసా గుతూ ఒక వర్గాన్ని కించపరిచే విధంగా ఇప్పటికే ఎన్నో మార్లు మాట్లాడా డని,మరోసారి మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు రెడ్డు ఐక్యవేదిక సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దొంగల బాపు రెడ్డి, ఉపాధ్యక్షులు బావు రెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు గొట్టం నితిన్ కుమార్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



సిద్దిపేట,సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి) :సిద్దిపేట పట్టణంలోని రేష న్ దుకాణాల వద్ద సెప్టెంబర్ 10వ తేదీ నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వ హించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సంబం. దిత రేషన్ షాపుల వద్ద వార్డు ఆఫీసర్లు, ఫీల్ అసిస్టెంట్ల ఆధ్వ ర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు నిర్ణీత సమయానికి తమకు సంబంధించిన రేషన్ షాపుల వద్దకు హాజరై స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.

# తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పాలి

### స్పీక్ప అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

### రాఘవాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా



సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 09 ,(ప్రజాజ్యోతి):తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసా ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై సిద్దిపేట రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని మండిపడ్డారు. తాతా మధు తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని స్పీకర్కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తాతా మధు వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం రాఘవాపూర్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన అనంతరం మాజీ మంత్రి హరీష్రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు. బీఆర్ఎస్కు వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్పీకర్ పదవి రాజకీయాలకు అతీతమైన రాజ్యాంగబద్ధమైన పదవి అని స్పష్టం చేశారు. శాసనసభకు అధ్యక్షత వహించే వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అవమానించడమేన న్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికను రాజకీయ రగడలకు ఉపయోగించుకోవడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. సభలో చర్చించాల్సిన అంశాలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు దిగడం ద్వారా ప్రజల దృష్టిలో బీఆర్ఎస్ నాయకుల అసలు వైఖరి బయటపడుతోందన్నారు.ఆదివాసి జిల్లా నాయకుడు బండి శివకుమార్ మాట్లాడుతూ.. పోలీసులపై దాడికి ప్రయత్నించిన బీఆర్ఎస్



నాయకులను అడ్డుకున్న స్పీక్ప తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందన్నారు.ఎన్ఎస్యూఐ రూరల్ మండల అధ్యక్షుడు గ్యార రఘుపతి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొరాది రమేష్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే శాసనసభలో మాట్లాడాలని సూచించారు. రోడ్లపై హంగామా చేయడం, వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండద న్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గారిపల్లి రాములు మాట్లాడుతూ.. తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ద్వారా బీఆర్ఎస్ నాయకుల దళితుల పట్ల ఉన్న వైఖరి మరోసారి బయటపడిందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ను తిరస్కరించినా ఆ పార్టీ నాయకుల తీరులో మార్పు రాలేదన్నారు. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా అహంకారపూరిత వైఖరిని కొనసాగించడం ప్రజలు గమనిస్తున్నార న్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాల్సిన సమయంలో రాజకీయ గందరగోళానికి పాల్పడటం మానుకోవా లని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ పదవులను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నాయకుల తీరును ఎండగడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పిట్ల వెంకటి, ఉపస ర్పంచ్ కంతుల వెంకటేష్, మండల నాయకులు మహిపాల్రెడ్డి, కనకయ్య, యాదగిరి, రాజేశం, గ్యార బాబు, సంయొద్దీన్, కిషన్, రామచంద్రం, బాలరాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ కూల్చివేతపై స్పందించిన అధికారులు

### ప్రజా జ్యోతి ఎఫెక్ట్ లబ్ధిదారులకు నోటీసులు జారీచేసిన పంచాయతీ కార్యదర్శి శ్వేత


ప్రజాజ్యోతి

డ్రైనేజీ కూల్చివేసి అక్రమ నిర్మాణాలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి ) డ్రైనేజీ కూల్చివేతపై ఇటీవల వచ్చిన ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు. బుధవారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో డ్రైనేజీ కూల్చివేతపై పంచాయతీ అధికారులు స్పందించి నోటీసులు జారీచేసిన పంచాయతీ కార్యదర్శి శ్వేత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ కూల్చివేసిన కాలువను పునర్నిర్మాణం చేయాలని తెలియజేశారు నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని నోటీసులో పేర్కొన్నారు. నోటీసులో పేర్కొన్న ప్రకారం మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచించారు.

## విత్తన గణపతి తో సంప్రదాయం.. పర్యావరణ పరిరక్షణకు సందేశం



గజ్వేల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి): మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆశయంతో రూపొందించిన విత్తన గణపతి విగ్రహాన్ని సిద్దిపేట జిల్లా సీపీ రష్మి పెరామల్కు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలనే సందేశాన్ని విత్తన గణపతి అందిస్తున్నమని తెలిపారు.విత్తన గణపతిని పూజించిన అనంతరం విగ్రహాన్ని నేలలో నాటితే, అందులోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదుగుతా యని పేర్కొన్నారు.భక్తి, పర్యావరణ పరిరక్షణను సమ న్వయం చేసే వినూత్న కార్యక్రమంగా దీనిని కొనసాగి స్తున్నట్లు తెలిపారు.వారితో పాటు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అనిల్తో పాటు పలువురు ఉన్నారు.



## వీరపల్లి శంకర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 09 ,(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్రావు మరణాన్ని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొంటూ, ఆయనపై కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట రూరల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్లు, పార్టీ నాయకులు బుధవారం సిద్దిపేట రూరల్ పోలీస్స్టేషన్కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజా జీవితం లో ఉన్న నాయకుడు మరో ప్రజా ప్రతినిధి మరణాన్ని కోరుకునేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడిపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై సమగ్రంగా విచారణ జరిపి, నిజానిజాలను నిర్ధారించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజల మధ్య విద్వేషాలు, ఉద్రిక్తతలు పెంచేలా వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వెంటనే కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు బుగ్గ రాజు, నాగరాజు, తిరుపతి, కృష్ణ, కోడూరు రాజు, శ్రీనివాస్, దేవేందర్, గోపీనాథ్, బాల్రాజ్, బీఆర్ఎస్వీ నాయకుడు రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా మాట్లాడితే నాలుకకోస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చిన్నకోడూరు, సెప్టెంబర్09,(ప్రజాజ్యోతి):-స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ సాగునీటి ప్రధాత కేసీఆర్ మరణాన్ని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు కోరుకోవడం దేవుడు కూడా క్షమించడని కెసిఆర్ పై మరో మారు అడ్డగోలుగా మాట్లాడితే నాలుక కోస్తామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామిని శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు హెచ్చరించారు. బుధవారం నాడు చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై ఫిర్యాదు చేసిన అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే శంకర్, దిష్టిబొమ్మ దహనం చేశారు.దేవుడు ఇచ్చిన రాత ప్రకారం చావు అందరికి వస్తుంది కానీ అందరి కన్నా ముందు చావు వచ్చేది కాంగ్రెస్ పార్టీకే అన్నారు.తెలంగాణను సాధించిన నాయకుడు కేసీఆర్ చావాలని కోరుకుంటూ కాంగ్రెస్ గూండాలను సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ఫామ్ హౌస్ దగ్గరకు పంపిస్తున్నాడన్నారు.ప్రజా సంక్షేమాన్ని కాంక్షించినకేసీ ఆర్ చావును కోరుకుంటున్న రేవంత్ రెడ్డి దిక్కుమాలిన రాజకీయాలను తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తోందన్నారు.రాజకీయంగా ఎదుర్కోలేక చావులు కోరుకునే స్థాయికి దిగజారడం కాంగ్రెస్ నేతల అసహనానికి నిదర్శనమన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వస్తే ఎక్కడ



ప్రభుత్వం పరువు పోతుందో అనిప్రజల సమస్యలపై తమను నిలదీస్తారని భయంతో అసెంబ్లీలో చర్చ జరగకుండా రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నాడ న్నా రు. అమలు చేస్తామన్న 420 హామీలు వెయ్యి రోజులైనా అమలు కాలేదు కాబట్టి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చ జరగొద్దనే ఆలోచనతోరేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడన్నారు. బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పై దాడి చేసి నేడు ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి కుల రాజకీయాలకు తెర తీసాడన్నారు. బిఆర్ఎస్ పార్టీపై చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తమ కాండను ప్రజలందరూ గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ప్రజలు పాతాళంలోకి తొక్కే సమయం ఎంత దూరంలో లేదన్నారు.కాంగ్రెస్ నాయకులకు బందోబస్తు ఏర్పాటు చేసి దగ్గరుండి దాడులు చేయిస్తూ కేసీఆర్ రక్షణగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు దాడి చేయడం అన్యాయమన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో రౌడీయిజానికి తెర లేపుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రద్దుచేసి రాష్ట్రపతి పాలన ను విధించాలనే డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు ధర్మాజీపేట తిరుపతిరెడ్డి,సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచులు ఇట్టబోయిన శ్రీనివాస్,మాకు మహేష్, పార్టీ నాయకు లు ఎనరెడ్డి భూమిరెడ్డి, కాల్వ ఎల్లయ్య,ఉమేష్ చంద్ర, ములకల కుంటయ్య,దేవయ్య, ఎల్లయ్య,శ్రీనివాస్,హరీష్, మొండయ్య,రఘు తదితరులున్నారు.



---

## బీడీ కార్మికులకు రూ.4,016 జీవన భృతి వెంటనే అమలు చేయాలి

### సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య



మిరుదొడ్డి, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి ): బీడీ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన నెలకు రూ.4,016 జీవన భృతిని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ వినోద్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి మండలంలోని పలు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు బీడీలు చుడుతూ కుటుంబాలను పోషించుకుంటు న్నారని తెలిపారు. బీడీ పరిశ్రమలో పని రోజులు తగ్గిపోవడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అర్హత ఉన్నప్పటికీ జీవన భృతి అందని కార్మికులను గుర్తించి, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామాల వారీగా బీడీ కార్మికుల వివరాలను సేకరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంజయ్య విజ్ఞప్తి చేశారు.



## తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పాలి

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి): తెలంగాణ శాసనస భ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ జిల్లా నాయకుడు చెన్నై భూపాల్ గౌడ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని భూపాల్ గౌడ్ పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై బాధ్యతారాహి తంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాజకీయ విమ ర్శలు పరిమితులకు లోబడి ఉండాలని, వ్యక్తిగతంగా కించప రిచే వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదు్కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని భూపాల్ గౌడ్ అన్నారు.



### భక్తులకు భోజనం అందించడం కోసమే

## అన్న ప్రసాద సదనము

### రిటైర్డ్ ఐఏఎస్ కెవి రమణ చారి

కొండపాక సెప్టెంబరు 9 (ప్రజా జ్యోతి):- కొండపాక శివారులోని ఆనంద నిలయం ఆవరణలో కొలువైన ఉమా రామలింగేశ్వర సహిత అష్టాదశ శక్తి పీఠ దేవాలయానికి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాక దేశం నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయం ఆవరణలో అన్న ప్రసాద సదనమును ఏర్పాటు చేసినట్టు దేవాలయ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారుడు కె.వి రమణాచారి పేర్కొన్నారు. అష్టాదశ శక్తి పీఠం ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన అన్న ప్రసాద సదనాన్నికిమ్స్ ఆస్పత్రి చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కొండపాకలో అష్టాదశ శక్తిపీఠ దేవాలయం ఏర్పాటయిందని సుదూర ప్రాంతాల్లో ఉన్న అష్టాదశ శక్తి అమ్మవార్లను దర్శించే భాగ్యం లేని వారికి కొండపాక లో కొలువైన ఈ దేవాలయం భక్తుల అదృష్టమని పేర్కొ న్నాడు. శక్తి పీఠాన్ని మరింత ప్రాబల్యంలోకి తీసుకురావడం కోసం మనందరం కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. కిమ్స్ ఆస్పత్రి చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య మాట్లాడుతూ ఇతరు లకు సేవ చేసే గుణం ఉన్నవారికి దైవం అండగా ఉంటుందని సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందన్నారు. ఇతరులకు సహాయం చేయడం అనేది ప్రతి వ్యక్తి అలవర్చు కోవాలని పేర్కొన్నారు. ఆస్తులు సంపాదించడం కాదు పిల్లలను మంచిగా చదివించి ఉత్తములుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు పాటుపడాలన్నారు. ఏదైనా కష్టపడితేనే ఫలితం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆనంద నిలయం చైర్ పర్సన్ లత, వికలాంగుల సేవ సంస్థ చైర్మన్ వంశీ రాధాకృష్ణ , కొండలరావు ట్రస్టు చైర్మన్ నాగరాజు, రిటైర్డ్ ఉప విద్యాధికారి పెద్ది వైకుంఠం, గ్రామ సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## 18 గంటల నిరంతర విద్యుత్ అందించాలి

## వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్9 (ప్రజాజ్యోతి): రైతు కష్టాల్లో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా రైతు పక్షాన నిలబడటమే తన బాధ్యతగా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన రైతు ర్యాలీలో పాల్గొని రైతుల సమస్యలకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులకు సరైన సమయానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ విద్యుత్ శాఖ ఎస్ఈ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట చుట్టుపక్కల కాల్వలు ఉన్నప్పటికీ చెరువుల్లోకి సాగునీరు చేరకపోవడం దురదృష్టకరమని, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగిస్తూ చెరువులు, కుంటలను నీటితో నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు అవసరమైన సమయంలో వ్యవసాయానికి 18 గంటల పాటు విద్యుత్ నిరంతరాయంగా అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఆపన్నహస్తం

## రూ.52 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మిరుదొడ్డి, సెప్టెంబర్ 8, (ప్రజాజ్యోతి): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆపన్నహస్తంగా నిలుస్తోందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. మిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన రగయ్యగారి మల్లారెడ్డి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.52 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషితో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును వల్లాల సత్యనారాయణ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య చికిత్స ఖర్చులు భారంగా మారుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులకు అవసరమైన సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని సత్యనారాయణ తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం వల్ల చికిత్స ఖర్చుల విషయంలో కొంత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం మంజూరు కావడానికి కృషి చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి, సహకరించిన నాయకులకు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల నరసింహారెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేయాలి

## తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

## తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



తొగుట, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి): కేసీఆర్ మరణాన్ని కోరుకునే విధంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో కలిసి తొగుట ఎస్ఐ వి. నవీన్ను కలిసి ఫిర్యాదు చేసి, ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ విమర్శలు చేయడం వేరు, ఒక నాయకుడి మరణాన్ని కోరుకోవడం వేరని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్ర బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంబంధిత వీడియోలు, సోషల్ మీడియా పోస్టులను పోలీసులు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, వర్తించే చట్టాల ప్రకారం వీర్లపల్లి శంకర్పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత దూషణలకు దిగడం చేతగానితనానికి నిదర్శనమని సొసైటీ చైర్మన్ కే.హరికృష్ణా రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ను అవమానించే ప్రయత్నాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా ప్రతిఘటిస్తాయని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్సీ ల మీద చర్యలు తీసుకున్న స్పీకర్, మరి ఎమ్మెల్యే మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, సర్పంచ్ లు బక్క కనకయ్య, పన్యాల ప్రవీణ్ రెడ్డి, కోల వెంకటస్వామి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు సుతారి రమేష్, ఐలయ్య, నర్సిరెడ్డి మల్లేశం, అరుణ్ కుమార్, రాజిరెడ్డి, బండారు స్వామి గౌడ్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# డి-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు

సిద్దిపేట,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడంతో పాటు, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి చికిత్స, పునరావాసం, అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్దిపేట జిల్లాలో డి-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి సి.హెచ్. శారద తెలిపారు.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మాదకద్రవ్యాల డిమాండ్ తగ్గింపు కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక పథకం కింద ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆసక్తి, అర్హత కలిగిన సంస్థలు ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం సిద్దిపేట కలెక్టరేట్ లోని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల,ట్రాన్స్జెండర్స్ సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

# దళితులు నడిచిన రోడ్డును పసుపు నీళ్లతో కడగడమా..?

## బీఆర్ఎస్ నేతల తీరుపై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం



గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):ఎర్రవల్లి సమీప గ్రామాల్లో దళితులు డప్పు చప్పుళ్లతో నడిచిన రహదారులపై బీఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లు చల్లడం సిగ్గుచేటని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. బుధవారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు నడిచారని రోడ్లను శుద్ధి చేయడం ద్వారా అంటరానితనం, అస్పృశ్యత, కుల వివక్షతను ప్రోత్సహించే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని ఆయన ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ దొర అహంకారాన్ని ఆ పార్టీ నేతలు ఒంటబట్టించుకున్నారని విమర్శించారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ, అదే తరహాలో పార్టీ నేతలు కుల వివక్షకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి ఫ్యూడల్ భావజాలాన్ని తెరపైకి తీసుకురావడం సమాజానికి మంచిది కాదన్నారు.యుగాలు, తరాలు మారుతున్నా గ్రామాల్లో కుల వివక్ష కొనసాగడం బాధాకరమని, సామాజిక ప్రజాస్వామ్యంతోనే దళితులకు నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుందని అన్నారు. దళిత సమాజాన్ని కించపరిచేలా వ్యవహరించిన వారిపై బీఆర్ఎస్ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని, సంబంధిత నేతలను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దళితులు నడిచిన రహదారిపై పసుపు నీళ్లు చల్లిన ఘటనపై సంబంధిత నేతలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలోని దళిత సమాజాన్ని చైతన్యపరిచి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు.

# రాక్షస పాలన కాదు రామ పాలన కావాలి

## జనసేన దుబ్బాక నియోజకవర్గం నాయకులు మారోజు లక్ష్మణ్



దుబ్బాక, సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కావాల్సింది రాక్షస పాలన కాదని రామ పాలన రావాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో ప్రజలను అయోమయానికి గురి చేస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని జనసేన దుబ్బాక నియోజకవర్గం నాయకులు మారోజు లక్ష్మణ్ అన్నారు. శాసనసభ సమావేశాల దృష్ట్యా బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రామ పాలన అవసరమని నేటి రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడుతారన్నారు. నాడు బిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోకుండా తమ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తూ కాలం వెళ్లదిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి రాష్ట్రంలో అనిశ్చితి నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీ ద్వారా ప్రజలకు ప్రజా పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు సైతం జనసేనాని కోసమే ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరి, విజయ్, అశోక్, ఉపేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్



తొగుట, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి): మాజీ సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో బుదవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ సర్పంచుల జేఏసీ కార్యదర్శి బొడ్డు యాదవ్ మాజీ సర్పంచులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచులు తమ పదవీకాలంలో గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేశారని, పనులు పూర్తయినా ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఇప్పటికీ పెండింగ్లో ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. మాజీ సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్ బిల్లులు మరియు ఎస్ఎఫ్సి నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల కోసం గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, బకాయిల కోసం వారు రోడ్డెక్కే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. మాజీ సర్పంచుల బిల్లులు మా భిక్ష కాదని, మేము చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన న్యాయమైన బకాయిలన్నారు. బిల్లులు విడుదల చేసే వరకు మాజీ సర్పంచుల పోరాటం ఆగదని హెచ్చరించారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు మాజీ సర్పంచుల జేఏసీ నాయకులను అరెస్టు చేసి సైదాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల జేఏసీ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్, కార్యదర్శి కేశవైన మల్లయ్య యాదవ్, మంగ నరసింహులు, అరవింద్ రెడ్డి, యాకూబ్ నాయక్, రమేష్ గౌడ్ తదితర మాజీ సర్పంచులు పాల్గొని అరెస్టయ్యారన్నారు.

# పట్టుగూళ్ళకు మార్కెట్ లో మంచి డిమాండ్

## రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లత

## పెద్ద మాసాన్ పల్లి రైతు వేదికలో పట్టుగూళ్ళ పెంపకంపై అవగాహన సదస్సు

తొగుట, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):ప్రస్తుతం పట్టుగూళ్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మల్బరి సాగు చేయాలని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లత సూచించారు. నా పట్టు నా అభిమానం 2.0 కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ సిల్క్ బోర్డు ఆధ్వర్యంలో బుధవారం తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి





గ్రామ రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు ఆర్థికంగా ఎదగడానికి మల్బరీ సాగు ప్రస్తుతం మంచి లాభదాయకమైన పంట అని తెలిపారు. ప్రస్తుత సీజన్లో పట్టుగూళ్ళ పంట కన్నా మరొకటి లాభదాయకంగా లేదన్నారు. పట్టుపురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు వివరించడం జరిగిందన్నారు. ఎలినిఓ ప్రభావంతో నీటి కొరత ఉన్నందువల్ల రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. శాస్త్రవేత్తలు మల్లికార్జున్, రాఘవేంద్ర, జిల్లా నోడల్ ఆఫీసర్ తిరుపం రెడ్డి , జిల్లా అధికారి సామల ఐలయ్యలు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ రంగంలో పట్టు సాగు లాభాల పంట అని, ఆకు నాణ్యత, షెడ్డు క్లీనింగ్, రోగ నిరోధక చర్యలు, సేంద్రీయ ఎరువులతో మల్బరీ సాగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండలం తో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో నైపుణ్యాలతోనే విజయం

సిద్దిపేట,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ కెరీర్లో విజయాన్ని సాధించాలంటే క్రమబద్ధమైన ప్రణాళికతో పాటు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జీవన్కుమార్ సూచించారు.కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కెరీర్ రెడీనెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాంచ్ గరల్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ దివ్య విద్యార్థులకు కెరీర్ను సరైన దిశలో మలుచుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు, మెలకువలను వివరించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యతో పాటు కమ్యూనికేషన్, సమయపాలన, ప్రణాళిక, సమస్య పరిష్కార నైపుణ్యాలు వంటి అంశాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్వేత, మహిళా సాధికారత విభాగం బాధ్యులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణదేవి, కిషోర్, స్వప్న, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెండింగ్ గ్రామ పంచాయతీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకుల ముందస్తు అరెస్ట్

కొమురవెల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):గతంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ బి అర్ ఎస్ నాయకులు గొల్లపల్లి ఆంజనేయులు కొండ శ్రీధర్ ను కొమురవెల్లి పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లుల విడుదల కోసం చేస్తున్న మా పోరాటాన్ని అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరు. మీ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాలతో దాడి చేయించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికీ కేసీఆర్ను తమ నాయకుడిగా భావిస్తున్నారని అన్నారు.రేవంత్రెడ్డి మీరు రాష్ట్ర ముఖ్యమంత్రా? లేక ప్రతిపక్ష నాయకుడా? మీరే ఆలోచించుకోవాలి. కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీలు, ధర్నాలు చేయించాల్సిన బాధ్యతను మీరు తీసుకుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన బిల్లులను విడుదల చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ-ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, మానుపాడు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మాదాసు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):మర్కుక్లో నిన్న జరిగిన ధర్నాలో గాయపడి పోలీసుల నిర్బంధానికి గురైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,మాజీ జడ్పీటీసీ మల్లేశం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి,గజ్వేల్ మండల అధ్యక్షుడు భెండే మధుబుధవారం అహ్మదీపూర్లో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు.. మర్కుక్లో జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమలు, ప్రజా సమస్యలు, బీఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న అణచివేత వైఖరి తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను అణచివే య డం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, గత పదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వారు విమర్శించారు.వారితో పాటు గజ్వేల్ బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గొడుగు స్వామి, మాజీ ఎంపీటీసీ అశోక్, ఆకుల దేవేందర్, మాతపల్లి సర్పంచ్ మహిపాల్, అహ్మద్, రాయవరం సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో మెరుగైన ఫలితాలు

### సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్

### నానో ఎరువుల వాడకం పై క్షేత్రస్థాయి ప్రదర్శన



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్9 (ప్రజాజ్యోతి):సాంప్రదాయ ఎరువుల వాడకం కంటే నానో యూరియా వాడడం వల్ల అధిక ఫలితాలు సాధించవచ్చని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ తెలిపారు.బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల మధిర భట్టి రామన్నపల్లి లో ( ఆత్మ ) వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో వరి పంటలో నానో ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పత్తి పంటలో కంది అంతర పంట సాగుపై క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనాథ్ రైతులకు నానో యూరియా, నానో డిఏపి, లింగాకర్షణ బుట్టలు వేప నూనెలను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పంట ఎదుగుదల దశల్లో పిచికారీ చేయడం ద్వారా మొక్కలు బలంగా పెరిగి పంట దిగుబడి నాణ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్నాల శాస్త్రవేతలు, గ్రామ సర్పంచ్ అమ్ముల వెంకటయ్య , ఉప సర్పంచ్ సృజన సంపత్ , ఏ ఈ ఓ మీరా, వార్డు మెంబెర్ గోపి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్షను సహించేది లేదు

సిద్దిపేట,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించేది లేదని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ హెచ్చరించారు. ఎర్రవల్లి వద్ద దళితులు నిరసన తెలిపిన ప్రాంతాన్ని పసుపు, బండారీ నీళ్లతో శుద్ధి చేశారంటూ వస్తున్న ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనపై పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట వన్టౌన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దళితులు నిరసన తెలిపిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కల్పించిందన్నారు. సంప్రదాయ వృత్తిలో భాగంగా డప్పులు కొడుతూ దళితులు నిరసన వ్యక్తం చేయడం కొత్తేమీ కాదని అన్నారు. అయితే వారు నిరసన తెలిపిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యగా భావిస్తున్నామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన పలు హామీలు అమలు కాలేదని పూజల హరికృష్ణ ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని ఇచ్చిన హామీ, మూడెకరాల భూమి, దళిత బంధు వంటి అంశాల్లో దళితులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. దళిత ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను



పదవి నుంచి తొలగించిన తీరును కూడా ఆయన ప్రస్తావించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనలో దళితులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తోందని అన్నారు. దళిత నాయకుడికి ఉపముఖ్యమంత్రి పదవితో పాటు శాసనసభ స్పీకర్ పదవి, మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావులు దళితుల పట్ల తమ వైఖరిని



మార్చుకోవాలని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలపై బహిరంగంగా స్వం దించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారా లకు పాల్పడితే ప్రజలు తగిన గుణ పా ఠం చెబుతారని హెచ్చరించారు దళితు లపై వివక్షకు సంబంధించిన ఘటనల్లో బా ధ్యు లపై చట్టపరమైన చర్యలు తీసుకోక పోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వా మ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పూజల హరికృష్ణ హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, మైనారిటీ నాయకులు కలి కలియుముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రషద్, ఎర్ర మహేందర్, వాహబ్, గుర్రం అంజిరెడ్డి, రిక్కల మహేందర్రెడ్డి, మేరుగు రాజు, బొమ్మల ప్రవీణ్, నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి జయంతి వేడుకల్లో పాల్గొన్న

# మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి ) మండల వ్యాప్తంగా కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించమన్నారు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు . బుధవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిర్మలాపూర్ లో కాళోజి జయంతి వేడుకల్లో పాల్గొని కాలోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాళోజీ ప్రజా చైతన్యం, సామాజిక స్పృహ, తెలంగాణ భాషా సాహిత్య సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.అన్యాయాన్ని ఎదిరించడమే కాళోజీకి నిజమైన నివాళి అని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు.విద్యార్థులతో క్విజ్ మరియు తెలుగు భాష పై పాటల పోటీలు నిర్వహించమన్నారు.అదేవిధంగా విద్యార్థులతో బండారి బసవన్న నాటకాన్ని నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డీ, ఉపాధ్యాయులు



నరేందర్ ,రజిని ,నగేష్ మహేశ్వరీ, మోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# దళితుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### దళిత బంధును రద్దు చేసి హామీలను గాలికొదిలిన సీఎం రేవంత్ రెడ్డి

### గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ డాక్టర్ మల్లేశం

గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):దళితులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం తగదని గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ డాక్టర్ మల్లేశం విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దళితులకు చెప్పుకోదగ్గ ప్రయోజనం ఏమీ కలగలేదని ఆరోపించారు.బుధవారం గజ్వేల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితుల సంక్షేమానికి పెద్దపీట వేసి, దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు మల్లేశం పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజన కుటుంబాలకు 'అంబేద్కర్ అభయహస్తం' కింద రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు.అదేవిధంగా ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 30 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 18 శాతానికి పెంచడం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు.హామీలను అమలు చేయకుండా దళితులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు.శుభ, అశుభ కార్యాల్లో దళితులు డప్పులు వాయించడం సంప్రదాయమని, ప్రస్తుతం కాంగ్రెస్ నిర్వహిస్తున్న డప్పుల కార్యక్రమం కూడా దళితుల సమస్యల పరిష్కారానికి కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు.ఈ కార్యక్రమాల ద్వారా దళితుల సమస్యలు, చేవెళ్ల



డిక్లరేష్ప ప్రజల్లో చర్చ మొదలవడం బీఆర్ఎస్కు మేలు చేసే పరిణామంగా మారిందన్నారు.శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమ్సా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనంతరం విచారం వ్యక్తం చేసి క్షమాపణ చెప్పిన విషయాన్ని కూడా మల్లేశం ప్రస్తావించారు. ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేందుకే కాంగ్రెస్ డప్పుల కార్యక్రమాన్ని చేపట్టిందని ఆరోపించారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నారనే విషయాన్ని జీర్ణించుకోలేక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. సమావేశంలో తిమ్మాపూర్ సర్పంచ్ రాజు, చిన్నకిష్టాపూర్ సర్పంచ్ భగవాన్, పాములపర్తి సర్పంచ్ బాలకిషన్, మెదినీపూర్ సర్పంచ్ బూరుగు మధు, నాయకులు పొన్నాల కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మోహన్ బాబు, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

### దళిత బహుజనుల ఆరాధ్య దైవం

## డా. బీఆర్ అంబేద్కర్

### హమారా ప్రసా్ప కఠిన చర్యలు తీసుకోవాలి



గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి): ప్రపంచ మేధావి, విశ్వరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను అవమానించేలా పుస్తకం రచించినట్లు ఆరోపణ లు ఎదుర్కొంటున్న హమారా ప్రసా్ప ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ను కించపరిచేలా వ్యవహరించడం ద్వారా సమాజంలో కులాల మధ్య ఘర్షణ లకు దారితీసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంబేద్కప్ప 'కల్పిత నాయకుడు' అనే పుస్తకం రాసి అవమానించారని ఆరోపిస్తూ గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్లో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను కించపరిచేలా ఎవరైనా మాట్లాడినా, వ్యవహరించినా సహించేది లేదన్నారు. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను అవమానించే చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత, బహుజన, మైనారిటీ వర్గాలన్నీ ఏకమై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సందీప్ రంగారెడ్డి, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు పిడిచేడు లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బ్యాగరి యాదగిరి, నాయకులు నీలమయ్య, రవీందర్, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ స్ఫూర్తితో సమాజాన్ని మేల్కొల్పాలి

సిద్ధిపేట,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సామాజిక చైతన్యం కోసం కాళోజీ తన రచనల ద్వారా విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించిందని తెలిపారు.కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి ప్రతి ఏటా అధికారికంగా జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. కాళోజీ ఆలోచనలు, రచనలు, ప్రజా ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసీ సుదర్శన్రెడ్డి, డీబీసీడీఓ హమీద్, డీసీఎస్ఓ తనూజ, ఐఅండ్పీఆర్ డీవైఈఈ భూపాల్రెడ్డి, కలెక్టరేట్ ఏవో రాజ్కుమార్, డీటీఓ, డీఎస్సీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్ సర్పంచ్లు



సిద్ధిపేట రూరల్ ,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్రావుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిద్ధిపేట రూరల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు.సిద్ధిపేట ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి బీఆర్ఎస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్లు హాజరుకాకుండా నిరసన తెలిపారు. కేసీఆప్ప కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సర్పంచ్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కేసీఆప్ప వ్యక్తిగతంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన మాజీ ముఖ్యమంత్రి పట్ల బాధ్యతారహితంగా మాట్లాడటం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమన్నారు.మండల పరిషత్ సమావేశాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించాల్సిన వేదికలని, అయితే ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా అధికార పార్టీ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించాల్సి వచ్చిందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కేసీఆర్కు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలని బీఆర్ఎస్ సర్పంచ్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు బుగ్గ రాజు, నాగరాజు, తిరుపతి, కృష్ణ, కోడూరు రాజు, శ్రీనివాస్, దేవేందర్, గోపీనాథ్, బాల్రాజ్, బీఆర్ఎస్వీ నాయకుడు రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ నిర్వాసితుల హక్కుల పోరాటానికి న్యాయం

### తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు

### నేడు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



తొగుట, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి): మల్లన్నసాగర్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన తొగుట, తుక్కాపూర్ రైతులు, భూ నిర్వాసితుల హక్కుల కోసం సాగిన పోరాటానికి తెలంగాణ హైకోర్టు తీర్పుతో న్యాయం లభించిందని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు హర్షం వ్యక్తం చేశారు. 123 జీవో ప్రకారం భూమికి పరిహారం అందుకున్నప్పటికీ అర్హులైన నిర్వాసితులకు పునరావాసం మరియు పునరావాస పరిహారం ప్రయోజనాలు అందించాలని హైకోర్టు ఆదేశించిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 11 గంటలకు తొగుట మండల కేంద్రం లో భూ నిర్వాసితుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆనంతరం తొగుట మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అతిది గా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హారవుతారన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్లు సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



### ప్రశాంతంగా ముగిసిన

## యూజీసీ నెట్ పరీక్ష

సిద్ధిపేట అర్బన్ ,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం యూజీసీ నెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన మొదటి సెషన్లో మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షకు కేటాయించగా, 27 మంది హాజరయ్యారు. 20 మంది గైర్హాజరయ్యారు.మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన రెండో సెషన్లో 37 మంది విద్యార్థులు కేటాయించగా, 32 మంది హాజరయ్యారు. 5 మంది గైర్హాజరయ్యారు.పరీక్షల నిర్వహణను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పీ. రాజు, అబ్జర్వర్ శ్రీకాంత్, టీసీఎస్ అధికారి మహేష్బాబు, సిస్టమ్ అడ్మిన్ మహమ్మద్ షాదుల్లా పర్యవేక్షించారు. వీరితో పాటు రాజేశ్వర్, కరీముద్దీన్, శివ తదితరులు పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు.

## ప్రాచీన తాళపత్రాలు ఉంటే అందించండి

సిద్ధిపేట ,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):భారతదేశ ప్రాచీన, అరుదైన తాళపత్రాలు, చేతిరాత ప్రతులు, పాండులిపులు, ఇతర సాంప్రదాయ జ్ఞాన వనరులను సంరక్షించి, డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం జ్ఞాన భారత్మ్ మిషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తెలిపారు.ఈ మిషన్లో భాగంగా జిల్లాలో ప్రజల వద్ద ఉన్న ప్రాచీన తాళపత్రాలు, పాండులిపులు, చేతిరాత గ్రంథాలు, ఇతర అరుదైన జ్ఞాన సంపదను సేకరించి డిజిటలైజేషన్ చేసిన అనంతరం తిరిగి అందజేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఎవరి వద్దనైనా ఇలాంటి అరుదైన, విలువైన పత్రాలు ఉంటే కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో అందించాలని ఆమె కోరారు.భారతదేశంలో వేల సంవత్సరాలుగా వివిధ భాషలు, లిపులు, ప్రాంతాల్లో భద్రపరిచిన గ్రంథాల్లో చరిత్ర, సాహిత్యం, వైద్యం, విజ్ఞానం, ఖగోళశాస్త్రం, తత్వశాస్త్రం, కళలు, సంస్కృతి, సంప్రదాయ జ్ఞానానికి సంబంధించిన అమూల్యమైన సమాచారం ఉందని తెలిపారు.మాన్యుస్క్రిప్టుల గుర్తింపు, జాబితా తయారీ, శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షణ, డిజిటలైజేషన్, మెటాడేటా తయారీ, డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యాలని వివరించారు.సంరక్షణ – డిజిటలైజేషన్ – ప్రాప్యత – పరిశోధన విధానంతో భారతదేశపు అమూల్యమైన మాన్యుస్క్రిప్ట్ వారసత్వాన్ని భద్రపరచి, భారతీయ సంప్రదాయ జ్ఞానాన్ని దేశీయంగా, అంతర్జాతీయంగా అందుబాటులోకి తీసుకురావడమే జ్ఞాన భారత్మ్ మిషన్ ఉద్దేశమని తెలిపారు.

## అగ్గి పుల్లలతో కాళోజీ చిత్రం

### తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజీ

### రామకోటి రామరాజు




గజ్వేల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ జయంతిని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు చిత్రాన్ని అగ్గిపుల్లలను ఉపయోగించి అత్యద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుల భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు.అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ చైతన్యాన్ని చక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు.

# కేసీఆర్ చావు కోరుకోవడం దారుణం



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేయాలి

సిద్ధిపేట,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):తెలంగాణ సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటికి చావు డప్పులతో వెళ్లడం, ఆయన చావును కోరుకోవడం కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి చర్చలు ఎవరితో జరుపుతారని ఆయన ప్రశ్నించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి, కనకయ్య, జువ్వన్న కనకరాజు, సాయిప్రేమ్లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో రాజనర్సు మాట్లాడారు. అసెంబ్లీలో ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు.అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఉద్రిక్తత సమయంలో ఆవేశంలో మాట్లాడిన మాటలను పట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఫామ్హౌస్పై దండయాత్ర చేస్తామని ఒకరు, కేసీఆర్ చావును కోరుకుంటున్నామని మరొకరు మాట్లాడుతున్నా సీఎం రేవంత్రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను శాసనసభకు రాకుండా అడ్డుకోవడం, సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని గొంతునొక్కడమేనని రాజనర్సు అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన పథకాలను పక్కన పెట్టడంతో పాటు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.దళితుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు తెలుసునని రాజనర్సు అన్నారు. 1995లోనే దళిత చైతన్య జ్యోతి పథకాన్ని అమలు చేసిన ఘనత కేసీఆర్కు ఉందని గుర్తుచేశారు. ఆయన ఆలోచనలతోనే దళితబంధు పథకం రూపుదిద్దుకుందని, ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్ల చొప్పున దళితబంధు అమలు చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప ప్రజలకు రేవంత్రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్, హరీశ్రావు, కేటీఆర్లను విమర్శించడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేసి శాసనసభను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.22ఏ అంశంపై ప్రజలు ప్రశ్నిస్తే అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి ఎవరితో చర్చిస్తారని రాజనర్సు ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్రెడ్డి తన వైఖరిని మార్చుకుని ప్రజాస్వామ్యబద్ధంగా పాలన కొనసాగించాలని, లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తదుపరి ప్రభుత్వం బీఆర్ఎస్దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మేర సత్తయ్య, మోహిజ్, తిరుపతి, నవీన్, పరుశరాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాంలు అందజేత

### నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి

### 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి): ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ను నడిపించి కార్పొరేట్ విద్యను విద్యార్థులకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందించడం జరిగిందని 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్ అన్నారు. దుబ్బాక 18 వ వార్డులో ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ప్రభుత్వం





అందించిన యూనిఫామ్ అందించారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మాతృభాషను మరవద్దు

## ఎం.ఈ.ఓ. ప్రభుదాస్

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి): తెలంగాణ భాష, యాస గురించి, మన భాష గొప్ప తనాన్ని ఇతర ప్రాంతాల వారికి తెలి యజేయడానికి కాళోజి నారాయణ రావు చేసిన కృషి ఎనలేనిదని ఎం.ఈ.ఓ. ప్రభుదాస్ అన్నారు. తెలంగాణ భాష దినోత్సవం బుధవారం నాడు లచ్చపేట మోడల్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు కవులు, రచయితల చిత్రపటాల ప్రదర్శన తెలుగు పుస్తకాల ప్రదర్శనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులకు 12 అంశాల్లో భాషా సంబంధమైన పోటీలను ప్రిన్సిపల్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఈ.ఓ. ప్రభుదాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే కవులు రచయితలు తెలంగాణ మాటలికం తెలంగాణ భాష యాస గురించి వివరించడం ద్వారా ప్రాంతీయ స్వాభిమానత పెరుగుతుందని అన్నారు. జాతీయ భాష అయిన హిందీ, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ వంటి భాషలను మాట్లాడుతూనే మాతృభాష అయినటువంటి తెలుగును మరువకూడదన్నారు. అనంతరం గత సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో తెలుగులో 99 మార్కులు సాధించిన 16 మంది విద్యార్థులకు పదవ తరగతిలో శత శాతం మార్కులు సాధించిన విద్యార్థికి బహుమతులు ప్రధానం చేశారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

### 20 వార్డుల్లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు.. టీకాలు కూడా



గజ్వేల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టింది. అనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీధి కుక్కలను పట్టుకుని అవసరమైన టీకాలు ఇవ్వడంతో పాటు కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, మున్సిపల్ కమిషనర్ పి. గణేష్ రెడ్డి తెలిపారు.పట్టణంలోని 20 వార్డుల్లో దశలవారీగా వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు వారు పేర్కొన్నారు. వీధి కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి..

# 'చలో హైదరాబాద్'

### సెప్టెంబర్ 10న భారీగా తరలిరావాలని

### గజ్వేల్ తేజక్ పిలుపు




గజ్వేల్, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గజ్వేల్ ఉద్యోగుల తేజక్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో 'చలో హైదరాబాద్' కార్యాచరణ, ఉద్యోగుల భాగస్వామ్యం, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎన్జిఓ గజ్వేల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి భరత్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్, సిద్దిపేట కలెక్టరేట్ యూనిట్ ఉపాధ్యక్షుడు మధుకర్, టీఎన్జీవో గజ్వేల్ జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానుకుమార్,గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు ఆదిమూలం నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్తో పాటు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిమ్స్‌లో తూంకుంట నర్సారెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ ప్రముఖులు

### మాజీ రాజ్యసభ సభ్యులు కేశవరావు



గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):ఎర్రవల్లి ఫామ్హౌస్ వద్ద నిన్న జరిగిన నిరసన కార్యక్రమంలో తోపులాటలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, మాజీ రాజ్యసభ సభ్యులు కేశవరావు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఈనగాల వెంకట్రామ్రెడ్డి, మాజీ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత గుప్తా తదితరులు నర్సారెడ్డిని పరామర్శించారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా నాయకుడు ఎంపీ రఘునందన్‌రావు

### కార్యకర్త కుటుంబానికి కొండంత అండ..

### పిల్లల చదువు బాధ్యత స్వీకరణ

మిరుదొడ్డి, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి): ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్రావు మరోసారి చాటిచెప్పారు. కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అకాల మరణం పొందిన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేటకు చెందిన





బీజేపీ మాజీ బూత్ అధ్యక్షుడు దివంగత ఊళ్లేంగల నరేష్ కుటుంబానికి ఎంపీ రఘునందన్రావు భరోసాగా నిలిచారు. నరేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ గతంలోనే ఆయన పిల్లల చదువు బాధ్యతను తాను స్వీకరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పిల్లల విద్యాభ్యాసానికి సంబంధించి చర్యలు చేపట్టారు. నిజాంపేట్లోని శ్రీ మంజీరా స్కూల్ ప్రిన్సిపాల్తో ఎంపీ స్వయంగా మాట్లాడి, నరేష్ పిల్లలను పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నారు. పిల్లల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఈ రోజు నుంచి వారి విద్యాభ్యాసానికి అయ్యే పూర్తి ఖర్చును ఎంపీ రఘునందన్రావే భరిస్తారని స్పష్టం చేశారు. కార్యకర్త కుటుంబానికి ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవడంతో పాటు పిల్లల భవిష్యత్తుపై బాధ్యత తీసుకోవడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎంపీ రఘునందన్రావు పేర్కొన్నారు. నరేష్ కుటుంబానికి తాను ఇచ్చిన హామీని అమలు చేయడం ద్వారా పిల్లల చదువుకు భరోసా కల్పించారు. పిల్లలు ఉన్నతంగా చదువుకుని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని చూపించడమే నిజమైన నాయకత్వం అంటూ పార్టీ శ్రేణులు ఎంపీ రఘునందన్రావు సేవా దృక్పథాన్ని కొనియాడారు. కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీ తీరుపై పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# రాజీతో కేసులకు పరిష్కారం



సిద్ధిపేట,సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి): చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని, రాజీ పడదగిన కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్ ఐపీఎస్ సూచించారు. సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన వివాదాలు, రోడ్డు ప్రమాద కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, చెక్ బౌన్స్ తదితర రాజీ పడదగిన కేసుల్లోని నిందితులు, ఫిర్యాదుదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.చిన్నచిన్న కేసుల విషయంలో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరగడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతుందని పేర్కొన్నారు. న్యాయశాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరస్పర అంగీకారంతో సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని కమిషనర్ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అలాంటి కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లుతెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందడంతో పాటు, ఇరువర్గాల సమయం, ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు.

# గాయపడిన మాదాసు శ్రీనివాస్‌కు కేటీఆర్, హరీశ్రావు పరామర్శ

## మర్కుక్ ధర్నాలో తోపులాట ఘటనపై ఆరా..

## ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు

గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ధర్నా సందర్భంగా పోలీసులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటలో గాయపడి పోలీసుల నిర్బంధానికి గురైన గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్రావు పరామర్శించారు.మాదాసు శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న హరీశ్రావు,ధర్నా సందర్భంగా జరిగిన ఘటనపై వివరాలను ఆరా తీశారు.పోలీసుల తోపులాటలో గాయపడిన తీరును, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను కేటీఆర్, హరీశ్రావుకు వివరించారు.గాయపడిన నాయకుల ఆరోగ్య పరిస్థితిపై కూడా వారు ఆరా తీశారు.పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకత్వం పార్టీ వర్గాలు తెలిపాయి.

# వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి

## జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి): వినాయక చవితి సందర్భంగా జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకులు ముందస్తుగా పోలీస్ అనుమతి తీసుకోవాలని ఎస్ఐ కృష్ణారెడ్డి సూచించారు. విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం, నిర్వాహకుల వివరాలు, కార్యక్రమ తేదీలు తదితర వివరాలను తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్లో ఆన్లైన్లో నమోదు చేసి, అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి పొందాలని తెలిపారు. ఆన్లైన్లో వివరాల నమోదు కోసం తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్ను వినియోగించుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని తెలిపారు.

# హామీల అమలు కోరితే అరెస్టులా?

## హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

## అక్రమ అరెస్టులు నిరసిస్తూ

## అంబేద్కర్ విగ్రహానికి ఆశా వర్కర్ల వినతి





దుబ్బాక, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భారతమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ చలో అసెంబ్లీకి వెళ్ళిన ఆశా కార్యకర్తలపై పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రకటించడానికి వ్యతిరేకిస్తూ బుధవారం దుబ్బాకలోని అంబేద్కర్ విగ్రహానికి ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రావాల్సిన హక్కుల కోసం ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తున్న ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలు విధిస్తూ, అక్రమ అరెస్టులు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని, కొత్తగా ఎలాంటి డిమాండ్లు కోరడం లేదని, ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల రూపాయల వేతనాన్ని పెంచి, అదనపు భారాలను తగ్గించి, ఆశాలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నార. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సంతోషి, లత, మమత, రజిత, భాగ్యలక్ష్మి, దేవేంద్ర, రమ్య, లక్ష్మి పాల్గొన్నారు.

# రాజకీయ డ్రామాలు వీడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

## జనసేన నాయకులు కమ్మరి శ్రీను



గజ్వేల్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):గజ్వేల్ లో రాజకీయ డ్రామాలు వీడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని జనసేన నాయకులు కమ్మరి శ్రీను అన్నారు.తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య కొనసాగుతున్న రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలను నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు కమ్మరి శ్రీను మాట్లాడుతూ.. తెలంగాణలో గత రెండు రోజులుగా చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య కొనసాగుతున్న రాజకీయ డ్రామాలపై జనసేన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రంపై లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం పెంచుతూ, ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమం, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకే పరిమితమవుతోందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి ప్రజలకు ఉపయోగపడే అంశాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చలు జరపాలని జనసేన తరపున డిమాండ్ చేశారు. శాసనసభ ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపే వేదికగా ఉండాలని, రైతుల సమస్యలు, యువతకు ఉపాధి, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు చర్చించాలని కోరారు. ప్రస్తుత రాజకీయ విధానాలను మార్చుకోకుండా ఇరు పార్టీలు ఇదే తీరును కొనసాగిస్తే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు లింగం, నాయక్, కనకరాజు, నరేష్, కిషోర్, సుధాకర్, శివ, శ్రీకాంత్, దిలీప్, ప్రశాంత్, సాయి, భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే సస్పెన్షన్ చెస్తారా?

## ప్రశ్నించే గొంతుకలను అనిచివేయలేరు

## బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి



రాయపోల్, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి): ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ప్రశ్నిస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెన్షన్ చేయడం ఎంతవరకు సమంజసమని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో గద్దెనెక్కి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ శాసనసభ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడంతో పాటు సస్పెండ్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు బుధవారం నాడు విలేకరులతో మాట్లాడు తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అత్యంత దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకల ను నొక్కడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశంలా కనిపిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, వారిని సభ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నించే గొంతుకలను సస్పెండ్ చేసినంత మాత్రాన ప్రజా సమస్యలు కనుమరుగు కావని, ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని రాజిరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలని కోరారు.